

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 137 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 21 -12-2024 వెల: 5/రూ -

# మటూర్ చక్కర కర్మాగారంలో కార్మిక చట్టానికి తూట్లు

## మంత్రి ప్రారంభించిన చెక్కర కర్మాగారం యాజమాన్యం నిర్వహకం

చక్కర కర్మాగారంలో కార్మికుల పట్ల నిర్లక్ష్యం.

జడలేని లేబర్ అధికారులు.

గోదావరి గంగ చెక్కర కర్మాగారం నిర్వాహకుల ఇష్టారాజ్యం.

మంజీర నదిలో మృత్యువాత పడుతున్న చేపలు.

జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకారులు.

మత్తు నిద్రలో కాలుష్య నియంత్రణ అధికారులు.




**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మటూర్ శివారులో ఏర్పాటుచేసిన గోదావరి గంగా చెక్కర కర్మాగారం నిర్వాహకులు వ్యర్థ జలాలను మంజీర బ్యాక్ వాటర్ లో వదలడంతో చేపలు మృత్యువాత పడడంతో చుట్టూ ప్రక్కల మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మంజీర నది కాలువలో ముగా జీవులు దప్పిక కాస్త ప్రాణ సంకటహారంగా మారింది.. ఈ చెక్కర కర్మాగారాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభించడంతో అడ్డు అదుపు లేకుండా వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల పలు గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.. అలాగే చక్కర కర్మాగారం నిర్వహకునికి పక్క జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఓ అడిషనల్ కలెక్టర్ బంధువు కావడంతో సంగారెడ్డి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల జంకుతున్నారనే ఆరోపణలున్నాయి. ఒకవైపు అధికార పార్టీకి చెందిన నేతలు ఇంకో వైపు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో కార్మికుల పట్ల వ్యర్థ జలాలు మంజిరాలో వదలడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేడు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కర్మాగారం యాజమాన్యంతో వాగ్వాదానికి దిగిన ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

2లో



ఫార్ములా ఈ-కార్ రేసులో

## కేటీఆర్ కు రిలీఫ్

**10 రోజుల వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశం ఏసీబీ విచారణకు సహకరించాలని కేటీఆర్ కు ఆదేశాలు**

**తెలంగాణ బ్యూరో,డిసెంబర్ 20 (డైలీ రిపోర్ట్):** తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఊరట లభించింది. 10 రోజుల వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 30 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఏసీబీ విచారణకు సహకరించాలని కేటీఆర్ ను హైకోర్టు ఆదేశించింది.ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు.

# కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం 600 కోట్లు: రేవంత్ రెడ్డి



**హైదారాబాద్,డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారన్న రేవంత్ రూ. 600 కోట్ల డబ్బులు రావాల్సి ఉందని చెప్పారన్న సీఎం తానను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని వ్యాఖ్య ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై శాసనసభలో చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. స్పీకర్ పోడియంలోకి కూడా దూసుకుపోయారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై చర్చించాలని ఇంతకాలం కేటీఆర్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారని... రూ. 600 కోట్ల పెండింగ్ నిధులు రావాల్సి ఉందని... వాటిని ఇవ్వాలని అడిగారని రేవంత్ చెప్పారు. మీరు ఓకే అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారని తెలిపారు. ఎఫ్ఈవో ప్రతినిధులు తనను కలిసిన తర్వాతే తనకు ఈ విషయం తెలిసిందని చెప్పారు. కార్ రేస్ నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ. 600 కోట్ల విలువైనదని రేవంత్ అన్నారు. పెండింగ్ డబ్బుల కోసం నిర్వాహకులు తన వద్దకు వచ్చినప్పుడే ఆ విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. తాను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని అన్నారు. ఈ విషయంపై ఏసీబీ విచారణ జరుగుతోందని అన్నారు. కేటీఆర్ వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోందని... అందువల్ల తాను ఎక్కువ మాట్లాడడంలేదని చెప్పారు.

# దమ్ముంటే అసెంబ్లీ లో చర్చ పెట్టాలి!

రాష్ట్రంలో ప్రతీకార పాలన జరుగుతోంది ..

ఇది పాపిష్టి ప్రభుత్వం ..

బీఆర్ఎస్ నేతలు పాల సాయిరాం , గుండు భూపేశ్ ల ధ్వజం..



**సిద్దిపేట , (డైలీ రిపోర్ట్) , డిసెంబర్ 20 :** వ్యక్తిగత కక్షతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు పాల సాయిరాం , గుండు భూపేశ్ లు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అవినీతి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తుందని ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతీకార పాలనకు, పాపిష్టి పాలనకు ఇది ఉదాహరణ అని అన్నారు. గత ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను తిట్టని రోజు లేదన్నారు. తమకు న్యాయస్థానాల మీద అపార గౌరవం ఉందని ఉద్యమకాలంలో కూడా ఇలాంటి కేసులను ఎన్నో ఎదుర్కొన్నామన్నారు. ఇలాంటి వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. ఈ రేస్ కు సంబంధించి అన్ని నిజాలను రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతుందన్నారు. ఫార్ములా ఈ రేస్ వల్ల తెలంగాణ ప్రభుత్వానికి 700 కోట్ల లాభం జరిగిందని నెల్సన్ అనే సర్వే ఇప్పటికే చెప్పిందని గుర్తు చేశారు. జీవించడానికి ఎంతో అనువైన నగరంగా హైదరాబాద్ ఉండడం వల్లనే ఫార్ములా ఈ రేస్ ఇక్కడకు వచ్చిందన్నారు. కేసీఆర్ ను, కేటీఆర్ ను, గత ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి తెలంగాణ హైదరాబాద్ బ్రాండ్ ను సీఎం రేవంత్ రెడ్డి దెబ్బతీస్తున్నారన్నారు. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి కానీ, ప్రత్యర్థులను ప్రజా క్షేత్రంలో ఎదుర్కోవాలి తప్ప , ప్రతీకార దాడులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమం లో నాగుల ప్రశాంత్ గౌడ్, గుజ్జు రాజు, శ్రీకాంత్, రాజశేఖర్, నాగరాజు, పర్శరాములు తదితరులు ఉన్నారు.

# గోతులతో అధ్వానంగా ఇంద్రేశం రహదారి

రాకపోకలు చేసేందుకు ప్రయాణికుల నరకయాతన!

గత ఐదేళ్లుగా ఈ రోడ్డు ఇలానే ఉంది!

నిత్యం ప్రమాదాలు కట్టడి చేసే వారే లేరా?

రోడ్లు మరమ్మతులు చేయాలని కోరుకుంటున్న స్థానికులు



2లో

## రావులపల్లిలో పూజ గదిలో దీపం అంటుకొని ఇల్లు ధగ్నం



**శంకర్‌పల్లి డిసెంబర్ 20:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గౌండ్ల మాధవి రోజు మాదిరిగా దీపం పెట్టి తన పని నిమిత్తం బయటికి వెళ్ళగా దీపం కింద పడి బట్టలు అంటుకోవడంతో బీరువాలోకి మంటలు వెళ్లి బీరువాలో ఉన్న బట్టలు తగలబడి చాలా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. రూ. 90 వేల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త 14 ఏళ్ల క్రితమే మతిస్థిమితం లేక వెళ్లిపోయాడని ఆమె తెలిపింది.ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు.

# మటూర్ చక్కర కర్మాగారంలో కార్మిక చట్టానికి తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

**పాత పరికరాలతో కర్మాగారం నిర్మాణం**

వారం రోజుల క్రితం ఈచెక్కర కర్మాగారంలో పనిచేసే కార్మికుల ఒంటిపై వేడి నీరు పడడంతో చర్మం కాలిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి.. ఈ కర్మాగారం పాత పరికరాలతో నిర్మించడంతో లీకేజీ అయ్యి కార్మికుల ఒంటిపై పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు..

**పనికి తగ్గ వేతనం పట్ల శూన్యం.**

గంగ గోదావరి చక్కర కర్మాగారంలో కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి కార్మిక చట్టాన్ని తూట్లు పొడుస్తూ ఎనిమిది గంటలు చేయాల్సిన పనిని పన్నెండు గంటలు చేపిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.. కర్మాగారంలో తరుచుగా ప్రమాదాలు జరగడంతో కార్మికుల ప్రమాదాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల జిల్లా కలెక్టర్ కార్యలయంలో ఈ నెల బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి పిపడ్ పల్లి మోహన్ మరియు సంగారెడ్డి అసెంబ్లీ అధ్యక్షుడు దావిద్ మరియు పార్టీ కార్యకర్తలు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

**చెక్కర కర్మాగారం మేనేజర్ వివరణ**

ఇదే విషయం పై మేనేజర్ రవీందర్ రెడ్డిని ఫోన్ ద్వారా వివరణ కోరగా కర్మాగారం లో ఏం జరిగింది అని అడుగగా ఇది ఇంటర్నల్ సమస్య మేమే సలో చేసుకున్నాం అంటూ తెలిపారు. అలాగే కర్మాగారంలో కార్మికులను 8 గంటలు పని చేసుకోకుండా 12 గంటలు చేపించుకుంటున్నారని కార్మికులు తెలిపారని అడుగగా పని ఉన్నప్పుడు చేపించుకోవాలి అని పొంతనలేని సమాధానం చెబుతూ దాటవేసే ప్రయత్నం చేశారు..

# పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

## వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటు

### - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం/బొల్లారం ,డిసెంబర్20(డైలీ రిపోర్ట్):** పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల అనుబంధం గ్రామాలను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాల ప్రజలను పన్నుల పేరుతో నిరుపేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం కారణంగా.. ఉపాధి హామీ పనులు నిలిచిపోవడమే కాక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. అంతేకాక పన్నులు తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. దేశంలోనే వ్యవసాయ ఆదర్శ మండలంగా పేరు గాంచిన గుమ్మడిదల అనుబంద గ్రామాలను గ్రామాలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# నస్పూర్ లో భారీగా అక్రమ కలప పట్టివేత



**నస్పూర్, డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని తీగల్ పహాడ్ కి చెందిన బాలాజీ టింబర్ డిపోలో అక్రమంగా నిల్వజేసిన టేకుకలపను శుక్రవారం అటవీ శాఖ అధికారుల ప్రత్యేక బృందం పట్టుకున్నారు. పక్కా ముందస్తు సమాచారం లో భాగంగానే అధికారులు దాడి చేయగా సినిమా పక్కిలో టింబర్ డిపోకి చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో, పేపర్ ప్లేట్ల తయారీ కేంద్రంలో, ఇలా పల్లోచ్చట్లలో అక్రమంగా నిలువ చేసిన కర్రను గుర్తించి అడవి శాఖకు చెందిన అధికారులు సీజ్ చేశారు. వీటివిలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజనల్ ఎఫ్ఆర్ఓ నరేందర్, మంచిర్యాల ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్ఓ రమాదేవి, కొప్పుల రవి, రత్నాకర్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో రాణించాలి గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి



**కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా క్రీడల అధికారి రమాదేవి అన్నారు. సీఎం కప్ సందర్భంగా మండల , మున్సిపల్ స్థాయి లో వీరా పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మూడు రోజులపాటు జిల్లా స్థాయి క్రీడలు హోరాహోరీగా జరిగాయని పేర్కొన్నారు. వివిధ క్రీడల్లో 600 పాల్గొనగా 403 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. క్రీడాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ ఉద్ధవ్, ఏటీడీవో చిరంజీవి, జి సి డి వో శకుంతల, గిరిజన క్రీడల అధికారి మీనా రెడ్డి ,ప్రధానోపాధ్యాయుడు జంగు, పేట సెక్రటరీ కృష్ణమూర్తి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వెంకటేష్, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ధర్మారావు, క్రీడా పాఠశాల శిక్షకులు విద్యాసాగర్ ,అరవింద్, తిరుమల, పిడి,పి టి లు సాంబశివరావు ,మధుసూదన్, విద్యాసాగర్ ,వెంకటేష్ ,బిక్కు, లక్ష్మణ్ ,మంగవతి, జయశ్రీ, ఇందిరా ,నాగరాణి ,అంజలి, రాకేష్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# గోతులతో అధ్వానంగాఇంద్రేశం రహదారి





(మొదటి పేజీ తరువాయి)

**పటాన్ చెరువు , డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్ :** ఇంద్రేషం నుండి నర్సాపూర్ వెళ్లే రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సిందే. రహదారి మొత్తం గోతులు, దుమ్ము, ధూళితో ప్రయాణం నరక ప్రాయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా ఇంజనీరింగ్ కళాశాల బస్సులు, 20కిపైగా గ్రామాలు, తండా వాసులు రైతులు వేల మంది ప్రజలు రోడ్డెక్కితే ఒళ్లు హూనమే. దారి పొడవునా గుంతలు, పైకి తేలిన కంకర రాళ్లు, దుమ్ము, ధూళి ఇలా ఒకటేంటి అసలు రోడ్డు ఎలా ఉండకూడదో చెప్పడానికి దీన్ని మించిన ఉదాహరణ మరొకటి కనిపించదేమో అన్నటుగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రోడ్డు ని మరమ్మతులు జరిపించి ప్రమాదాలు జరగకుండా దుమ్ము దులితో ప్రజలు శ్వాస కోశతో ఇబ్బందులు పడకుండా రోగాల బారిన పడకుండా స్థానికులను పరిసర ప్రాంతాల్లో వెళ్తున్న ప్రయాణికుల ను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు .

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**శంకర్‌పల్లి డిసెంబర్ 20:(డైలీ రిపోర్ట్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 2,4,5 వార్డులలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాలను అనుసరించి సర్వేలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, లక్ష్మమ్మ రాంరెడ్డి, వార్డు ఆఫీసర్ కృష్ణవేణి, దశరథం, వీరకుమార్, ఆనంద్, సోహెల్ ఉన్నారు.



# అమిత్ షా వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం

## అంబేద్కర్ పుణ్యం వల్లనే రిజర్వేషన్ తో హోం మంత్రి అయ్యావు అమిత్ షా

## అంబేద్కర్ నే విమర్శించడం సిగ్గుచేటు

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంతకిషన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్



**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** పార్లమెంట్ లో భారతరత్న డాక్టర్ అంబేద్కర్ ను అవమానించేల వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వైఖరిని నిరసిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పట్టణం కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం జేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించరు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంతకిషన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్ లు మాట్లాడుతూ..రాజ్యాంగ కర్త బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ను రాజ్యసభలో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను వెంటనే పదవిలో నుండి తొలగించాలని వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు నాగరాజు, అమీర్ బేగ్, ప్రదీప్ యాదవ్, నాయకులు రవినాథ్, నవాజ్, కిరణ్ గౌడ్, యాదగిరి, కసిని రాజు, రాజంపేట శ్రీనివాస్, చంద్రిక కరుణాకర్, శ్రీశైలం యాదవ్, సంతోష్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**కుమ్రం భీం ఆసిఫాబాద్,డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కి మాజీమంత్రి ఫరిదోద్దిన్ పేరు నామకరణం చేయాలనిమాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారి కి వినతి పత్రం సమర్పించిన నాయకులుఈ కార్యక్రమంలో డాక్టర్ యండి నిసార్ సాహేబ్, పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, హర్షద్ అలీ , మక్సుద్ ,అయుబ్ ,మొయిజ్ ,షౌకత్ ,బాబా , ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

డైలీ రిపోర్ట్ డిసెంబర్20 జహీరాబాద్

# కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలి

### జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు 48 గంటల ఆందోళన కు పూనుకున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు

### గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయండి



**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 20 ( డైలీ రిపోర్ట్):** కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. యాదగిరి అన్నారు గత రెండు రోజుల నుండి సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద 48 గంటల ఆందోళన కాంటాక్ట్ ఏఎన్ఎంలు నిర్వహించి అనంతరం ఇన్చార్జి డిఎంహెచ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ గతంలో దశలవారీగా అనేక ఆందోళన పోరాటాలు నిరవదిక సమ్మెలు చేసిన సందర్భంగా ప్రభుత్వము పోరాటాలకు తలొగ్గి త్రిసభ్య కమిటీని నియమించిందని అన్నారు ఈ కమిటీ కనీసం చర్చలు కూడా జరపకుండా మళ్లీ కొత్తగా ఏ ఎన్ ఎం ల నియామక నోటిఫికేషన్ ఇవ్వడం సరి అయింది కాదని అన్నారు వెంటనే వ్రాత పరీక్షను నిలిపివేసి యూనియన్ లతో చర్చలు జరిపి ఏఎన్ఎంలకు రాత పరీక్ష కుండా లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏ ఎన్ ఎం లలో చాలామంది 45 నుండి 55 సంవత్సరాల వయసు ఉన్న వారు ఉన్నారని ఇప్పుడు పోటీ పరీక్షలకు వారు ఏ విధంగా సన్నద్ధం అవుతారని ప్రశ్నించారు ఇప్పటికే అదనపు పని బారాలతో ఏ ఎన్ ఎం లు పనిచేస్తున్నారని,వారిని నియమించిన ప్రదేశాలకు రవాణా సౌకర్యం లేకున్నా ప్రజలకు సేవలందిస్తున్నారని, అటువంటిది కనీసం వారి సేవలను గుర్తించకపోవడం వారిని తీవ్రంగా గుర్తించకపోవడం బాధాకరమన్నారు, ప్రస్తుత మించిన నోటిఫికేషన్ లో సర్వీస్ వెయిటేజీకి 50 మార్కులు ఇవ్వాలని వయో పరిమితిని ఎత్తివేసి సమాన పనికి సమాన వేతనాన్ని అందజేయాలని అదేవిధంగా ఎక్స్ గ్రేషియా ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించి జనాభా ప్రాతిపాదికన సబ్ సెంటర్లను పెంచి,పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు ఏ ఎన్ ఎం ల సమస్యలను పరిష్కరించేంత వరకు నిరవధిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు 48 గంటల ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం చాలా దారుణం అని అన్నారు ఏఎన్ఎం లు ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని ఉన్నారు. అందరికీ కాంట్రాక్ట్ యధావిధిగా ఎటువంటి ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేయడానికి మేము ఈ ఆందోళను నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మా బాధలను చూసి మమ్మల్ని అందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలని కోరుకుంటున్నాము. ఈ ఎగ్జామ్ రాయడానికి అర్హులేని సిస్టర్లు కూడా ఉన్నారు. ఎందుకంటే వాళ్లకు ఏజ్ అయిపోయింది ఈ ఎగ్జామ్ కంప్యూటర్ ఎగ్జామ్ పెట్టారు. ఇవి మేము రాయలేని పరిస్థితి ఎందుకంటే ఇప్పుడు ఫ్రెషర్స్ ఉన్నా కొత్త పిల్లలు ఉన్నారు. వాళ్లతో మేము పోటీ పడలేము వాళ్లకు మేము గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాము. కానీ మా సర్వీస్ ని చూడట్లేదు. మా ఏజ్ ని చూడట్లేదు చూడకుండా గత 22 సంవత్సరాలుగా కాంటాక్ట్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి తాకిన న్యాయం చేయాలని వారు ప్రధానంగా కోరుతున్నారు. మాకు ఏదైనా సహకారం చేయాలని ఈ 48 గంటలు దీక్షను ఆందోళనను నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకురాలు సంపూర్ణ, దీపిక, శ్యామల, జయ కళ్యాణి, శ్యామల, మాధవి తదితరులు పాల్గొన్నారు



## పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యలు..

### బిజెపి నియంతృత్వ పాలనకు నిదర్శనం

**యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**శేరిలింగంపల్లి, డైలీ రిపోర్ట్ :** నియోజకవర్గం లోని మియాపూర్ లో ఎం సిపిఐ(యు)పార్టీ ముజఫర్ అహ్మద్ నగర్ లో శుక్రవారం జరిగిన గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గదాగోని రవి మాట్లాడుతూ ఇటీవల జమిలి ఎన్నికల పై పార్లమెంటు ముందు బిల్లు రావడం, పార్లమెంటు లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత పద్దతుల్లో అవహేళన చేసి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యలు పరిశీలిస్తే రానున్న కాలంలో బారత రాజ్యాంగానికి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన దెబ్బ కొట్టే లక్ష్యం తో ఉందని ఇది బిజెపి యొక్క ఫాసిస్టు దోరణి స్పష్టంగా బయట పడుతుంది అని అందులో బాగంగా నే బిజెపి పార్లమెంటు లో వ్యవహారిస్తుంది అని అన్నారు.పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలు మరియు మహారాష్ట్ర ఎన్నికల్లో జరిగిన అవకతవకలు, మణిపూర్ లో హత్యాకాండ, రైతు, కార్మిక ఉద్యమాలు చర్చకు రాకుండా పార్లమెంటు ను పక్క దారి పట్టించే విధంగా చర్యలు తీసుకొని బిజెపి ప్రజలను చట్ట సభలను పక్కదారి పట్టించే విదానాన్ని యంసిపిఐ(యు) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.రానున్న కాలంలో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సమావేశం పిలుపు నిచ్చింది.ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి,వనం సుధాకర్, జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి, తుడుం అనిల్ కుమార్,తాండ్ర కళావతి, పి బాగ్యమ్మ, పల్లె మురళి, ఇస్లావత్ దశరత్ నాయక్, కర్ర దానయ్య, యం వై కుమార్, బి విమల పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు


### పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్



**శేరిలింగంపల్లి, డైలీ రిపోర్ట్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో డబుల్ బెడ్రూమ్ కాలని వాసూల నేతృత్వంలో సెమీ క్రిస్మస్ వేడుకలు చిన్నారుల ఆట పాటలతో సందడిగా కొనసాగింది, కార్యనిర్వహకులు సుధీష్ మరియు కాలని అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్ ప్రసంగిస్తూ పవిత్రమైన ఏసుక్రీస్తు జన్మదిన సంబరాల్లో భాగంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో మతాల అతీతంగా కాలని వాసులందరు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఐకమత్యంతో అన్నీ పండుగలు చేసుకోవాలని కోరుకుంటున్నాను అనీ తెలియచేసారు. కార్యక్రమంలో పాస్టర్ రమేష్,డబుల్ బెడ్రూమ్ కాలని అసోసియేషన్ సభ్యులు స్థానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వరి కొయ్యలు కాల్చడం పై రైతులకు అవగాహన

**బాసర డిసెంబర్ 20 (డైలీ రిపోర్ట్ ):** మండల పరిధిలోని రేణుకాపూర్ శివారులోని రైతుల పొలము లో రైతులకు శుక్రవారం వ్యవసాయ అధికారి శ్రీకర్, వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్ వరి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలను గూర్చి రైతులకు వివరించారు. రైతులు తమ పంట పొలాల్లో నివరి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలు రైతుకి మేలు కంటే నష్టాన్ని కల్గా చేస్తుందని తెలిపారు.వరి కొయ్యలు కాల్చిన సందర్భంలో మిత్ర పురుగులు నశిస్తాయని భూమి పై పొరకు నష్టము కలుగుతుందని,నేల సూక్ష్మ వాతావరణం దెబ్బ తింటు సేంద్రీయ కార్బనము తగ్గిస్తుందన్నారు. ఈ వరి కొయ్యలను భూమిలో కలియదున్నటం వలన సేంద్రీయ కార్బనం పెరుగుతు నేల భౌతిక నిర్మాణం మెరుగు పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో రైతులు, మండల పాల్గొన్నారు.



## అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుస్తోంది: జగ్గారెడ్డి



**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** బీసీలుగా చెప్పుకునే మోదీ, అమిత్ షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుస్తోంది. దేశ ప్రజల భావాలు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు.రాహుల్ గాంధీ బాధ్యత గాంధీ, నెహ్రూ అడుగుజాడల్లో నడవటం. అంబేద్కర్ రాజ్యాంగం వేరు భగవంతుడు వేరన్న విషయాన్ని అమిత్ షా గుర్తించాలి. అమిత్ షాకి బీజేపీ, రాహుల్ గాంధీకి తేడా.. రాహుల్ గాంధీ దేవుని మొక్కుతాడు పబ్లిసిటీ చెయ్యరు..కానీ బీజేపీ నేతలు దేవుడిని మొక్కితే పబ్లిసిటీ చేసుకుంటారు. దేవుడు అనేది నమ్మకం, ధైర్యం.. భగవంతుడు అనేది వ్యక్తిగత విషయం" అని జగ్గారెడ్డి తెలిపారు. ఇదే సందర్భంగా సంగారెడ్డిలో నేడు ఉదయం సంగారెడ్డి ఐ బీ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర పార్లమెంట్ లో అంబెద్కర్ ని అవమాన పరుస్తూ కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ లో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతు గా సంగారెడ్డి లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 10 గంటల వరకు ఐ బి వద్దకు రాగలరు. జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.

## ఘనంగా ఇగ్నిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ కార్యక్రమం....

### పిల్లల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి- మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్






**శేరిలింగంపల్లి,డైలీ రిపోర్ట్ :** ఇగ్నిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ యుఫోరియా 2024-25 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్, పద్మశ్రీ జ్ఞాన గాంధీ విచ్చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర కల్చరల్ క్రికెట్, డాన్సింగ్, బాక్సింగ్ ,లాంటి భరతనాట్యం, ఇలాంటి కార్యక్రమాలను ముఖ్య అతిథుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఇక్కడ ఈ పిల్లలు చేస్తున్న నృత్యాలు చూస్తుంటే నా స్కూల్ చిన్నతనం గుర్తొస్తున్నాయని ఆయన తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ స్కూల్ పిల్లలలో చదువుతో పాటు ఎంతో నైపుణ్యత, క్రీడా ఉత్సవం ఎంతగానో ఉంది అని కొనియాడారు. ఈ పిల్లలు చేస్తున్న నృత్యాలు చూస్తుంటే కళ్ళు చెదిరే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శనలు ఎంతో గొప్పగా ఉన్నాయని పిల్లలు బావి భవిష్యత్తులో మరింత పైకి ఎదగాలని మాదాపూర్ డిసిపి వినీత్ సూచించారు. అనంతరం పద్మశ్రీ జ్ఞాన గాంధీ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలకు సంబంధించిన అన్ని ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ స్కూల్ యాజమాన్యం పిల్లలకు ఎంతగానో చదువు చక్కగా చెప్పి వారి భవిష్యత్తును ఇంకా పైకి తీసుకెళ్లడానికి మరింత కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈవో దివ్య దంపతులతో పాటు, స్కూల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో మౌలిక సదుపాయాల కల్పనకు గత ఐదేళ్లలో రూ.3872.6 కోట్లు మంజూరు

**ఏపీలో 3 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు ఆమోదం.**

**కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ వెల్లడి.**

**లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి.**



**ఢిల్లీ/ఏలూరు, డిసెంబరు 20: (డైలీ రిపోర్ట్):** గత ఐదేళ్లలో ఏపీలో ముఖ్యంగా ఏలూరు జిల్లా పరిధిలో ఆసుపత్రుల నిర్మాణం, వర్గోన్నతికి సంబంధించి వివిధ పథకాల కింద ఎన్ని నిధులు కేటాయించారని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇచ్చారు.గత ఐదేళ్లలో ఏపీకి ఎన్.హెచ్.ఎం పథకం కింద 6 పీ.హెచ్.సిలు మంజూరు చేయగా 5 పూర్తయ్యాయని, ఏలూరు జిల్లాకు నాలుగు మంజూరు చేయగా పురోగతిలో ఉన్నట్లు, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ వింగ్స్ ఏపీకి 4 మంజూరు చేయగా 3 పూర్తయినట్లు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ఏపీకి 2,727, ఏలూరు జిల్లాకు 107 మంజూరు చేయగా పూర్తయినట్లు, 15వ ఆర్థిక సంఘం కింద బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఏపీకి 334 మంజూరు చేయగా 35, ఏలూరు జిల్లాలో 15 మంజూరు చేయగా ఒకటి పూర్తయినట్లు, ఏపీకి 9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మంజూరు చేసినట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫాస్ట్రక్చర్ మిషన్ కింద ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ ఏపీకి 26 మంజూరు చేయగా 13 పూర్తయినట్లు, ఏలూరు జిల్లాకు ఒకటి మంజూరు చేసినట్లు, క్రిటికల్ కేర్ బ్లాగ్స్ ఏపీకి 24, ఏలూరు జిల్లాకు ఒకటి మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. గత ఐదేళ్లలో నేషనల్ హెల్త్ మిషన్ (NHM) కింద మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఏపీకి PM-ABHIM కింద 1271.8 కోట్లు ఆమోదించినట్లు, 2021-22 నుండి 2025-26 వరకు ఏపీకి FC-XV హెల్త్ గ్రాంట్ కింద మొత్తం రూ. 2600.8 కోట్లు చొప్పున మొత్తం రూ.3872.6 కోట్లు ఆమోదించినట్లు మంత్రి బదులిచ్చారు. కేంద్ర ప్రాయోజిత పథకం (CSS) కింద ప్రస్తుతం ఉన్న జిల్లా రిఫరల్ ఆసుపత్రులతో అనుబంధంగా కొత్త వైద్య కళాశాలల స్థాపనకు ఈశాన్య, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలకు 90:10, ఇతర రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో కేంద్రం అనుమతిస్తుందని, ఈ పథకం కింద ఏపిలో పిడుగురాళ్ల, పాడేరు, మచిలీపట్నంలో మెడికల్ కాలేజీలతో సహా మూడు దశల్లో 157 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదించగా, ఏపీలోని మూడు మెడికల్ కాలేజీలలో పాడేరు, మచిలీపట్నం పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

# కేటీఆర్‌పై కేసు నమోదు హేయమైన చర్య

## ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది

## బిఆర్ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి: రంగయ్య గారి శ్రీనివాస్



**శంకర్‌పల్లి డిసెంబర్ 20:(డైలీ రిపోర్ట్):** గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగయ్య గారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# ఆనంద్ నగర్ కాలనీలో ఘనంగా సెమీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

## సర్వ మానవాళిని రక్షించేందుకే భూలోకానికి

## దైవజనులు రెవ. ఎ కృపారావు, పాస్టర్ ఎం భాస్కర్



**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** అమీన్పూర్ మండల పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో గురువారం రాత్రి ఇమ్మానుయేలు ప్రార్ధన మందిరం, ఆనంద్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా క్వారియర్ బృందం ఆధ్యాత్మిక పాటలతో, స్తుతి ఆరాధన నడిపారు. అనంతరం దైవజనులు రెవ. ఎ కృపా రావు, పాస్టర్ ఎం భాస్కర్ వాక్యపదేశం చేసారు. యేసుక్రీస్తు జన్మదిన%శీ% ప్రాధాన్యత గురించి వివరించారు. నశించిపోతున్న సర్వమానవాళిని రక్షించేందుకే యేసుక్రీస్తు భూలోకానికి మానవ రూపంలో రెండు వేల సంవత్సరాల క్రితం వచ్చారని తెలిపారు. ఆయన మార్గం అనుసరనీయమని, అయన బోధలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. జననేస్తం పత్రిక ఎడిటర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే పండుగ క్రిస్మస్ అని అన్నారు.అమీన్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తనయుడు సందీప్ గౌడ్ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు స్థానిక సంఘ కాపరి పాస్టర్ శోభన్ కుమార్ పుణ్యవతి అధ్యక్షతన జరిగింది. అనంతరం చిన్నారులు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రిస్మస్ కేక్ కటింగ్, న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ ఈ వేడుకలో క్రిస్మస్ పండుగ శుభసూచికగా కేక్ ను కట్ చేశారు. అలాగే ఇమ్మానుయేలు ప్రార్ధన మందిరం వారు ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండరును ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు,ఆనంద్ నగర్ సొసైటీ నాయకులు కె.సుధాకర్, శివ్వప్ప, సభ్యులు, స్థానికులు, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్‌తో గురుకుల విద్యార్థినులకు అస్వస్థత

### ఫుడ్ పాయిజన్‌తో గురుకుల విద్యార్థినులకు అస్వస్థత

ఘట్‌కేసర్: ఫుడ్ పాయిజన్‌తో మైనారిటీ గురుకులానికి చెందిన విద్యార్థినులు అస్వస్థతకు లోనయ్యారు. మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లా నాగారంలోని మైనారిటీ గురుకులంలో 450 మంది విద్యార్థినులు ఉన్నారు. గురువారం ఉదయం అల్పాహారం బోండా, మధ్యాహ్నం చికెన్‌తో భోజనం చేశారు. తిరిగి సాయంత్రం అల్పాహారంలో బొప్పాయి తిన్నట్టు విద్యార్థినులు తెలిపారు. కొద్ది సేపటి తర్వాత కొంతమంది విద్యార్థినులకు కడుపు నొప్పి, వికారంగా అనిపించడంతో ప్రిన్సిపాల్ స్వప్నకు తెలి పారు. ఆమె ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి విద్యార్థినులను వెంటనే తీసుకెళ్లారు. 33 మంది విద్యార్థినులను పరీక్షించి 9 మందిని అడ్మిట్ చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు ఆస్పత్రికి వెళ్లగా వార్డెన్, ఇతర సిబ్బందితో కలిసి దుర్భాషలాడింది. ఆస్పత్రికి మీరెందుకు వచ్చారంటూ ఫొటోలు తీ యకుండా అడ్డుకున్నారు. ప్రిన్సిపాల్ స్వప్న ను వివరణ కోరగా కడుపునొప్పి ఉందంటే విద్యార్థినులను ముందస్తుగా ఆస్పత్రికి తీసు కొచ్చామన్నారు. డాక్టర్ యాదయ్యను వివ రణ కోరగా 33 మందిని పరీక్షించామని అందులో 9 మందిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నామన్నారు. ఫుడ్ పాయిజన్‌తోనే ఇలా అయ్యిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



# మళ్లీ కనిపించిన పులి

## ఈసారి కెమెరాకు చిక్కింది ఆడ పులి



మంచిర్యాలరూరల్ (హాజీపూర్): మంచిర్యాల జిల్లా ముల్కల్ల, పాతమంచిర్యాల అటవీ సెక్షన్ పరిధిలోని గఢ్‌పూర్‌లో పులులు కెమెరాకు చిక్కాయి. గఢ్‌పూర్ సఫారీ మార్గంలోని ఓ చెట్టుకు అటవీశాఖ ఏర్పాటు చేసిన కెమెరాకు రెండుసార్లు వేర్వేరు పులులు చిక్కడం గమనార్హం. గత నెల 12న ఇదే కెమెరా మగపులి వెళుతున్న ఫొటోను తీయగా, తాజాగా బుధవారం ఉదయం ఇదే దారి వెంట వెళుతున్న ఆడపులి ఫొటోను తీసింది. అటవీ అధికారులు అడుగులను పరిశీలించి పులిగా నిర్ధారించారు.

**మిరప చేనులో పెద్దపులి**

కౌటాల: కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ మిరప చేనులో పెద్దపులి సంచారం కలకలం రేపింది. కౌటాల మండలం గుండాయిపేటకు చెందిన జాడే నవీన్ మిరప చేనుకు గురువారం ఉదయం నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. చేనులో పడుకుని ఉన్న పులిని చూసి భయపడి గ్రామానికి పరుగులు తీశాడు. సమాచారం అందుకున్న కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో వినయ్‌కుమార్ సాహూ, అధికారులు పాదముద్రలు పరిశీలించి పెద్దపులి అడుగులుగా నిర్ధారించారు. మహారాష్ట్ర నుంచి వార్ధానది దాటి వచ్చినట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు.



# గిరిజన దర్బార్ లోని దరఖాస్తులకు సత్వరమే పరిష్కారించాలి

### ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐఏఎస్

**మహబూబాబాద్/కొత్తగూడ, డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** కొత్తగూడ రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఆదేశించినారు. గిరిజన దర్బార్ లో కొత్తగూడ,గంగారం,గూడూర్,గార్ల,బయ్యారం మండలాల నుండి మొత్తం (48) దరఖాస్తులను పిఓ చిత్రా మిశ్రకు స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, గుండ్రపల్లి ప్రైమరీ స్కూల్ రీ ఓపెన్ చేయడానికి పర్మిషన్, గిరివికాసం నుండి బోర్లు, సెప్టెంబర్ లో కురిసిన అతి భారి వర్షాలకు కూలిపోయిన ఇండ్లు వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట, జిల్లాలోని ఆదివాసి ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులర్, అంగన్వాడి మంజూరు, బోత్తవాని గూడెం ప్రైమరీ స్కూల్ రీ ఓపెన్ చేసి టీచర్ ల ను కేటాయించుట, తిమ్మాపూర్ గ్రామంలో ఆరోగ్య సబ్ సెంటర్ గురించి దరఖాస్తులు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ,గంగారం,గూడూర్, గార్ల,భయ్యారం,మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**శంకర్‌పల్లి డిసెంబర్ 20:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. చెత్తను తడి పొడిగా వేరు చేయాలని, చెత్తను ప్లాస్టిక్ డ్రైనేజీల్లో, నాళాలలో వేయకూడదని, బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో చెత్త వేయరాదు. చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వగలరని కోరారు. ప్రజా మరుగుదొడ్లను వాడండి. పట్టణ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించబడింది. ప్లాస్టిక్ బదులుగా జూట్, క్లాత్ బ్యాగులను మాత్రమే వాడండని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొడుకును హత్య చేసిన తండ్రి

### బిడిఎల్ - భనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం






**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 20(డైలీ రిపోర్ట్):** ప్రతి రోజు మద్యం సేవించి కుటుంబ సభ్యులను వేదిస్తున్న కొడుకును కర్ర తో తలపై మోదీ హత్య చేసిన తండ్రి.మృతుడు వెంకట్ రెడ్డి గతం లో తల్లి పై దౌర్జన్యం చేసే కొట్టిన కేసులో జైలు శిక్ష అనుభవించాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 4 గం..లో సమయంలో ఇంటి వద్దనే హత్య .క్యాసారం గ్రామానికి చెందిన అతెల్లి అనంత రెడ్డి (63) తన కుమారుడైన మృతుడు అతెల్లి వెంకట్ రెడ్డి (34) ప్రతి రోజూ మద్యం సేవించి తల్లి తో పాటు తండ్రిని వేధిస్తున్నడని. .. మృతుడి తండ్రి తన దగ్గర వున్న కర్రతో తలపై గట్టిగా కొట్టడంతో ఆతెల్లి వెంకట్ రెడ్డి అక్కడికక్కడే మృతి.సమాచారం తెలుసుకున్న బిడిఎల్ - బానూర్ పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పటాన్ చేరు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచ స్థాయికి ఎదగాలి

## అసమాన సేవల్ని అందిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం

### ఛాన్సర్, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**రాజేంద్రనగర్, డిసెంబర్ 20 , (డైలీ రిపోర్ట్):** 2047 నాటికి వ్యవసాయ రంగంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయం కులపతి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. భాగస్వాముల అందరితో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణలో పురోగతి సాధించాలని సూచించారు. రాజేంద్రనగర్ లో రెండు రోజులపాటు జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. రాజేంద్రనగర్ లోని పీజేటీ ఏ యూ క్రీడా మైదానంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనల్ని ప్రారంభించారు. వివిధ స్టాళ్లను పరిశీలించారు. తర్వాత ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్ ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉపకులపతి అల్దాస్ జానయ్య తో కలిసి ప్రారంభించారు. కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ గుర్తింపు పత్రాలని అందజేశారు. తర్వాత విశ్వవిద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు. 60 ఏళ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ అభివృద్ధికి అసమాన సేవల్ని అందించిందన్నారు. సోనామసూరి, తెలంగాణ సోనా వంటి వంగడాలు రూపొందించిందన్నారు. భవిష్యత్ ప్రణాళికల అమలులో విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి అధునాతన పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలోకి విస్తృతంగా తీసుకురావాలని గవర్నర్ సూచించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ సహాయంతో విశ్వవిద్యాలయం త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ నీ ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ విద్యని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఫీజులు తగ్గించడం స్వాగతించదగినదన్నారు. జై జవాన్, జై కిసాన్ అనే నినాదం ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చేతుల మీద ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం వాతావరణ మార్పులు వంటి కొత్త సవాళ్లని ఎదుర్కొని మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గవర్నమెంట్ పిలుపునిచ్చారు. ఉదయం ఉత్సవాల ప్రారంభ సదస్సులోనూ.స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన కిసాన్ మేళా లోను తుమ్మల నాగేశ్వరరావు రైతులని ఉద్దేశించి ప్రసంగించారు. 60 ఏళ్ల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయం భవిష్యత్తులో దేశానికి దిక్సూచిగా మారాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటలు, మన నేల స్వభావానికి తగ్గట్లుగా అనువైన పంటలు, అందుకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు అందించాలని విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వ్యవసాయ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. రైతు బీమా, రైతు రుణమాఫీలతో పాటు సంక్రాంతి తర్వాత రైతు భరోసాను అమలు చేస్తామన్నారు. హార్టికల్చర్, పంటలు, కూరగాయలు పామాయిల్ సాగు పెరగాలన్నారు. బిందు, తుంపర సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి చేయుతనిస్తామన్నారు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పట్టభద్రులు రావాలని వ్యవసాయ రంగంలో అధిక జనాభా నిమగ్నం కావాలని తుమ్మల ఆకాంక్షించారు. దేశ ప్రధానుల చేతుల మీద ప్రారంభమైన విశ్వవిద్యాలయం రైతాంగానికి ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉందని ఆయనన్నారు. గత కొన్నేళ్లుగా ఈ విశ్వవిద్యాలయం వెనుకబాటుకి గురి అయింది అని.. దాని అధిగమించి పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని ఉపయోగించుకుని పరిశోధన, విస్తరణ విద్యలో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు.



రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం మొదటి 10 ర్యాంకుల్లో నిలవాలని తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందన్నారు. ప్రతి వ్యవసాయ కళాశాల పరిధిలో ఒక "మోడల్ అగ్రికల్చర్ ఫార్మ్" ను అభివృద్ధి చేయాలన్నారు. వాతావరణ మార్పుల కనుగుణంగా కరి కులమ్ లో రీసెర్చ్ లో మార్పులు తీసుకురావాలని, ఆర్టిఫిషియల్, డిజిటల్ టెక్నాలజీలను వినియోగించుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వజ్రోత్సవ ఉత్సవాల ప్రారంభ సమావేశంలో భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ సభ్యులు రమేష్ చంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత ఉపకులపతి అల్దాస్ జానయ్య తో తనకు పూర్వం నుంచి పరిచయం ఉందని ఆయన నాయకత్వంలో విశ్వవిద్యాలయ అభివృద్ధి పథాన సాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత విజయాలతో సంతృప్తి చెందకుండా భవిష్యత్తు లక్ష్యాల్ని నిర్దేశించుకోవాలన్నారు. నిధుల లభ్యత తగ్గడం వల్ల పరిశోధనలు వెనుకబడుతున్నాయని ఆ విషయంపై దృష్టి సారించాలన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఆహార ధాన్యాల ఉత్పాదక గణనీయంగా పెరిగిందన్నారు. తెలంగాణలో నీటిపారుదల సౌకర్యాలు, ఆహార ధాన్యాలు ఉత్పత్తి బాగా పెరిగిందన్నారు. అయితే కూరగాయలు, ఉద్యానవన పంటలు, పప్పు ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామని దీన్ని అధిగమించాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ విద్యనభ్యసించిన వాళ్ళు కేవలం ఉద్యోగాల కోసమే చూడకుండా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తయారు కావాలని రమేష్ చంద్ సూచించారు. గతంలో రైతులకి దక్కిన గౌరవం నేడు దక్కడం లేదని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ %వీ%. కోదండ రెడ్డి అన్నారు. రైతుకి వ్యవసాయానికి మూలమైన విత్తనాలు 90 శాతం ప్రైవేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లడం దురదృష్టకరమని ఆయనన్నారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు, వ్యవసాయ సంక్షేమం ప్రథమ ప్రాధాన్యాలని అందుకు అనుగుణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పనిచేయాలన్నారు. శాస్త్రవేత్తలు గ్రామాల్ని దత్తత తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సహకార వ్యవసాయ విధానం అవసరమని కోదండ రెడ్డి అన్నారు. రైతు సుఖంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూమి, విత్తనం, నీరు, రైతు చెమట వ్యవసాయానికి ఆధారాలన్నారు. మన వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశానికి తలమానికంగా ఉండాలని ఆకాంక్షించారు. పురుగుమందుల రహిత వ్యవసాయం కోసం మనమందరం కృషి చేయాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శించడం గొప్ప అనుభవం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈమధ్య ప్రధాని 131 కొత్త వంగడాలు విడుదల చేశారని వాటిలో కనీసం మన విశ్వవిద్యాలయం వంగడాలు




లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్య, పరిశోధన, విస్తరణల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది వ్యతిరేకిస్తున్నప్పటికీ జన్యు మార్పిడి పంటల సాగు నీ అనుసరించవలసిందేనన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇక్రిసాట్, క్రిడా వంటి సంస్థల సహకారం తీసుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీలని వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. రైతుల కష్టాలు నాటికి నేటికి అలానే ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు అన్నారు. ధరల పెరుగుదల, వాతావరణ మార్పులకి అనుగుణంగా రైతులకి చాలా చేయవలసి ఉందని ఆయన అన్నారు. వందేళ్ళ క్రితమే వ్యవసాయంగా ప్రాముఖ్యత గురించి మహాత్మా గాంధీ చెప్పారని మరో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సమరసింహా రెడ్డి అన్నారు. వ్యవసాయానికి అవసరమైన అన్నింటిని రైతులకు అందుబాటులో ఉంచాలని సమరసింహారెడ్డి సూచించారు. 60 ఏళ్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తానాన్ని %ూజీూాఖ% ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. నాటి ప్రధానులు లాల్ బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ లు, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి మొరార్జీ దేశాయ్ లు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చుట్టూ సుమారు 10 భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సంస్థలు ఉన్నాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వల్ల హైదరాబాద్ విత్తన రాజధానిగా రూపొందిందని జానయ్య వివరించారు. 60 ఏళ్లలో సుమారు 500 వంగడాలని విడుదల చేశామన్నారు. అదేవిధంగా సుమారు 32 వేల మంది గ్రాడ్యుయేట్లు బయటకొచ్చారన్నారు. 12 రాష్ట్రాల్లో సుమారు 3 కోట్ల ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపొందించిన వరి విత్తనాలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఇతర పంటల్లోనూ విశ్వవిద్యాలయం రూపొందించిన వంగడాలు విస్తృత వ్యాప్తి పొందాయన్నారు. 21 పేటెంట్లు సాధించామన్నారు అలాగే పౌల్ట్రీ, పశుసంవర్ధక రంగాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయం అపూర్వ ప్రగతి సాధించిందని అల్దాస్ జానయ్య అన్నారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రయాణం పై ఒక లఘు చిత్రాన్ని విడుదల చేశారు. అలాగే వివిధ సాగు పద్ధతులపై అనేక ప్రచురణల్ని కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఏ పి సి రఘునందన్ రావు, కమిషనర్ బి. గోపి, విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ బాల్ రాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డి. రాజి రెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, పద్మశ్రీ గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, . వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతులు రఘువర్ధన్ రెడ్డి, రాఘవ రెడ్డి, పద్మరాజు, వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రభాకర్ రావు, పూర్వ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కిసాన్ మేళా వేదికపై పలువురు తమ రైతులకు ఈ సందర్భంగా అవార్డులను బహుకరించారు.

## గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**మునిపల్లి డిసెంబర్ 20 (డైలీ రిపోర్ట్ ):** గ్రంథాలయాల ప్రాముఖ్యత విద్యార్థులకు తెలిపి విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కంకోల్ ప్రాథమిక పాఠశాలలో రీడ్ టు రూమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇన్స్ట్రక్షన్స్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రిసెప్షన్స్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థుల పైన ఉపాధ్యాయులు ఎక్కువగా దృష్టి పెట్టాలని దానితో పాటుగా గ్రంథాలయ పుస్తకాలను కూడా వాడాలని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యత వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతిరోజు పిల్లలు టైం టేబుల్ ప్రకారం గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీకి సంబంధించి మెటీరియల్స్ గురించి డీకోటబుల్ బుక్స్ ఒకటవ తరగతి చదువుతున్నవిద్యార్థులకు ఎంతగానోఉపయోగపడతాయన్నారు. పుస్తకాల పంపిణీ, వినియోగం గురించి కలెక్టర్ వివరించారు. చిన్నారులు నాటక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలోనిర్వహిస్తున్న డిజిటల్ క్లాసులను పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం కంకోల్ క్రమంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పరిశీలించి సర్వేను పకడ్బందీగాచేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అందించిన డి కోటబుల్ బుక్స్, పేరెంట్స్ క్యాలెండర్ ను కలెక్టర్ వల్లూరు క్రాంతి , డీఈవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ భీమ్ సింగ్, ఎంపీడీవో హరి నందన్ రావు ,మండల ప్రత్యేక అధికారి రామాచారి, తహసీల్దార్ ఆశాజ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుకారం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ మ్మ, వినోద్ మనిత రాణి దేవిక లావణ్య, రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్, తేజస్విని , లిటరసీ ఫెసిలిటేటర్ సంధ్య, విజయశ్రీ ,రవి తదితరులు పాల్గొన్నారు.





## అమీన్‌పూర్ రోడ్డుకు మహర్దశ

### రూ.45 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం

### శాసనమండలిలో ప్రస్తావించిన కోదండరాం

### ఫలించిన టీజేఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత రెడ్డి కృషి




**అమీన్ పూర్ ,డిసెంబర్ 20 :డైలీ రిపోర్ట్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ రోడ్డుకు మహర్దశ చేకూరనున్నది. శుక్రవారం శాసనమండలిలో అమీన్పూర్ రోడ్డు గురించి ఎమ్మెల్సీ కోదండరాం ప్రస్తావించగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరణ ఇస్తూ అమీన్పూర్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి 45 కోట్ల రూపాయలు కేటాయించామని సంక్రాంతి లోగా పనులు ప్రారంభించి మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. లింగంపల్లి నుండి అమీన్పూర్ మీదుగా ఉన్న రోడ్డు అధ్వానంగా మారిందని గత పాలకులు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జంట నగరాల అభివృద్ధిలో భాగంగా ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతి తర్వాత త్వరలోనే టెండర్లు కేటాయించి పనులు ప్రారంభించి అమీన్పూర్ ప్రజల కష్టాలు తీరుస్తామని అన్నారు. అయితే గతంలో టీజేఎస్ పార్టీ పటాన్చెరు ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి అమీన్పూర్ రోడ్డు కోసం ఎన్నోసార్లు అధికారులకు, మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన కృషితోనే నేడు అమీన్పూర్ రోడ్డును పునరుద్ధరిస్తున్నామని పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707